క్లుప్తంగా

లబ్ధి కలిగితేనే ఓటేయండన్న ఏకైక సీఎం జగనన్నే

నాదెండ్ల: మీ కుటుంబానికి నా వల్ల లబ్ధి కలిగితేనే నాకు ఓటేయండని అడుగుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని చిలకలూరిపేట మార్కెట్‌యార్డు చైర్మన్ గొంటు శ్రీనివాసరెడ్డి చెప్పారు. చందవరం గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి గ్రామ పార్టీ నాయకులతో కలిసి ప్రజలకు కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్ళ వైఎస్సార్ సీపీ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. ఐదేళ్ల పాలనలో గ్రామానికి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ సుమారు రూ.20 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ మస్తాన్‌వలి, ఎంపీటీసీ ప్రభావతి, ఉపసర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ప్రభాకరరెడ్డి, మస్తాన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు

చిలకలూరిపేట: మండలంలోని దండమూడి గ్రామానికి చెందిన 20 టీడీపీ కుటుంబాల వారు ఆ పార్టీని వీడి బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ టీడీపీ నాయకులు కనపర్తి గోవిందు, మద్దు సాగర్‌లతో పాటు చేరిన 20 కుటుంబాల వారికి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ టీడీపీ పెత్తందారి విధానాలు నచ్చక ఆ పార్టీని వీడినట్లు చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరినట్లు వివరించారు. పార్టీ విజయం సాధించేందుకు తమవంతు కృషి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు జరుగుల వెంకట్రావు, చప్పిడి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగ తెగిపడి రెండు గొర్రెలు మృత్యువాత

నాదెండ్ల: విద్యుత్ తీగ తెగిపడటంతో రెండు గొర్రెలు మృత్యువాత పడిన సంఘటన మండల కేంద్రమైన నాదెండ్ల శివారు జాష్టివారి పాలెం గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. బాధిత రైతు మేకల శివయ్య తెలిపిన వివరాల మేరకు మంగళవారం రాత్రి వర్షంతో కూడిన భారీ ఈదురుగాలులకు విద్యుత్ తీగ తెగి గొర్రెల మందపై పడింది. దీంతో రెండు గొర్రెలు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. సుమారు వీటి విలువ రూ.40 వేల వరకూ ఉంటుందని బాధిత రైతు వాపోయాడు.

పోస్టల్ కాలనీలో ఎన్నికల ప్రచారం



నరసరావుపేట రూరల్: ప్రతి ఇంటికి మేలు చేసిన జగనన్నకు ఎన్నికల్లో అండగా నిలవాలని మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పోస్టల్‌కాలనీ సాయితిరుమల అపార్ట్‌మెంట్ ప్రాంతానికి చెందిన వైఎస్సార్ సీపీ అభిమానులు బుధవారం పోస్టల్‌కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ పి.అనిల్ కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఐదేళ్లలో సీఎం జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్ సీపీకి అవకాశం ఇవ్వాలని తెలిపారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా జగనన్న పాలన సాగిందని, ప్రతి ఇంటికి నేరుగా ప్రభుత్వ పథకాలు అందించారని గుర్తుచేశారు. పోస్టల్ కాలనీలో రోడ్లు, డ్రైయిన్‌లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆధ్వర్యంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు న్యాయవాది మండాది వెంకటేశ్వర రెడ్డి, యేరువ నాగిరెడ్డి, వేమారెడ్డి, అనురాధా రెడ్డి, సింగారెడ్డి వెంకటరెడ్డి, గజ్జల బ్రహ్మరెడ్డి, దొడ్డా హనుమంతా రెడ్డి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఘనంగా రెడ్‌క్రాస్ దినోత్సవం



నరసరావుపేట ఈస్ట్: జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలోని వారికి పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, లింగంగుంట్లలోని ప్రభుత్వాసుపత్రిలో త్వరలో రెడ్‌క్రాస్ సంస్థ బ్లడ్ సెంటర్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. విపత్తుల సమయంలో రక్తదానం, వైద్యసేవలు అందించటంలో రెడ్‌క్రాస్ సంస్థ ముందుంటుందని వివరించారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా వైస్‌చైర్మన్ పి.వి.ఎం.శరత్ బాబు, మేనేజింగ్ కమిటీ సభ్యులు కె.ఎం.ఎన్.వి.శ్రీనివాస గుప్త, డాక్టర్ సృజన, డాక్టర్ రహంతుల్లా పాల్గొన్నారు.







ప్రచార పర్వం

వినుకొండ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రచారం విస్తృతంగా సాగుతోంది. ప్రచార పర్వానికి ముగింపు దగ్గర పడుతుండటంతో దాదాగాపు అన్ని గ్రామాల్లో ప్రచారం ఊపందుకుంది. ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడితోపాటు ఆయన కుటుంబ సభ్యులు కూడా గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తుండటంతో పార్టీశ్రేణుల్లో మంచి జోష్ కనిపిస్తోంది. బ్రహ్మన్న ఏ గ్రామానికి వెళ్లినా అక్కడి గ్రామస్తులు, మహిళలు మంగళహారతులు పట్టి, గుమ్మడికాయలతో దిష్టి తీసి పార్టీ జెండాలు పట్టుకుని ఆయనతో కలసి అడుగులు వేస్తున్నారు. జగనన్న చేపట్టిన నవరత్న పథకాలతో గ్రామాలు ఎలా అభివృద్ధి చెందాయో, సంక్షేమ పథకాలు పేదల దరి ఎలా చేరాయో విశదీకరిస్తూ వారంతా ముందుకు సాగుతున్నారు. మొత్తం మీద పల్లెసీమల్లో జగనన్న నినాదాలు మిన్నంటున్నాయి. తమ ఓటు ఫ్యాను గుర్తుకే నంటూ ప్రతినబూనుతున్నాయి. -వినుకొండ (నూజెండ్ల)

ధర్మయుద్ధంలో గెలిచేది-నిలిచేది జగనన్నే

- ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్
- సంక్షేమ పథకాలు కొనసాగాలి
- ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు
- చిలకలూరిపేట మండలంలోని నాలుగు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



ప్రచార రథంపై ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు



చర్చిలో ప్రార్థనల్లో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు

చిలకలూరిపేట: రానున్న ఎన్నికల ధర్మయుద్ధంలో గెలిచేది, నిలిచేది ప్రజా సంక్షేమ ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ తెలిపారు. చిలకలూరిపేట మండలంలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడుతో కలిసి గోవిందపురం, కావూరు, లింగంగుంట్ల, దండమూడి గ్రామాల్లో పర్యటించారు. పార్టీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, తమ గ్రామానికి వచ్చిన నేతలకు అపూర్వ స్వాగతం పలికారు. నాయకులు పూలహారాలు వేయగా, మహిళలు హారతులు ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ముందుగా ఆయా గ్రామాల్లోని చర్చీల్లో ప్రార్థనలు, ఆలయాల్లో పూజలు నిర్వహించి ప్రచార పర్వాన్ని ప్రారంభించారు. అవ్వాతాతల్ని ప్రేమగా పలకరిస్తూ..ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ఆయా గ్రామాల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల లబ్ధి వివరాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రచార విజయరథంపై ఎక్కి రోడ్‌షోలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ పలు రాజకీయ పార్టీలతో పొత్తులు పెట్టుకుని, టీడీపీ నేత చంద్రబాబు మరోమారు రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు తన శక్తియుక్తులు ప్రయోగిస్తున్నారని వెల్లడించారు.

కూటమి నేతల బూటకపు మాటల్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాల్ని చూసి వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న సంక్షేమ పథకాలను రూపొందించి, పారదర్శకంగా అమలు చేశారన్నారు. కోవిడ్ సమయంలోనూ ఏ రాష్ట్రంలోని లేని విధంగా వలంటీర్ల వ్యవస్థతో దేశంలోనే అత్యధిక సేవలు అందించిన రాష్ట్రంగా ప్రశంసలు అందుకున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. అయితే 40 ఏళ్ల రాజకీయ అనుభం, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలు చెప్పుకోదగ్గ ఏ ఒక్క పథకమైనా బాబూ అందించాడా అంటూ ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి చేసిన జగన్ ట్రాక్‌తో టీడీపీ చంద్రబాబు ట్రాక్‌ను సరిపోల్చుకోవాలన్నారు. తమకు మేలు చేసిన సీఎం జగన్‌కు మద్దతుగా అంతా నిలవాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై తమ రెండు ఓట్లు వేసి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే...

పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ పేదల సంక్షేమాన్ని కోరే పార్టీ వైఎస్సార్‌సీపీ అని, ఇదే విధంగా రానున్న కాలంలోనూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నకు అండగా ఉండి ఆశీర్వదించాలన్నారు. తమ గుర్తు ఫ్యాన్ గుర్తు అని, ఈవీఎం మిషన్‌పై వరస నెంబర్ "1"ను రెండుసార్లు నొక్కి, పార్టీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజారీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా, ఎంపీపీ దేవినేని శంకరరావు, జడ్పీటీసీ సభ్యురాలు కోడే సుధారాణి, పార్టీ మండల అధ్యక్షుడు గుత్తా యామలయ్య, జే సీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, నాయకులు అబ్బూరి సుబ్బారావు, బండారు శ్రీనివాసరావు, కుప్పాల ప్రభుదాసు, గుత్తా రాగయ్య, అమరచౌదరి, పసువులేటి అంకమ్మ, గూడ్లూరి నాగరాజు, వీరయ్య, పెడవల్లి రవికుమార్, రామారావు, కక్కెర శ్రీనివాసరావు, చప్పిడి బాలస్వామి, మాజీ ఉప సర్పంచ్ బి వెంకటరావు, సన్నాయిల రత్తయ్య, మోదడుగు నాగేశ్వరరావు, మాజీ వార్డుల సభ్యులు దార్ల ఏసోబు, నలమల రవీంద్రబాబు, ఇండ్ల నారాయమ్మ, పావులూరి జ్యోతి, కొప్పుల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

పెత్తందార్ల పార్టీ టీడీపీని నమ్మవద్దు

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- పేదల పార్టీ వైఎస్సార్ సీపీ



బొందిలిపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

శావల్యాపురం: పేద బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి పాటు పడేది వైఎస్సార్ సీపీ అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ పేదల సంక్షేమ పథకాలు అందాలంటే ప్రజల ఆశీస్సులతో పాటు అఖండ మెజార్టీతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించాలన్నారు. అర్హత ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు పార్టీలకు కులమతాలకు అతీతంగా మంజూరు చేసినట్లు తెలిపారు. పేదల పార్టీ వైఎస్సార్ సీపీ అని పెత్తనం దార్ల పార్టీ తెలుగుదేశం పార్టీ, నమ్మవద్దన్నారు. టీడీపీ పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు గతంలో 600 హామీలు ఇచ్చాడని వాటిని అమలు చేయటంతో పూర్తి స్థాయిలో విఫలం అయ్యాడని అన్నారు. మరలా నూతన పథకాల పేరుతో ప్రజలను మోసం చేయడానికి చంద్రబాబు నాయుడు అబద్ధాలు చెప్పి అధికారం కోసం ఆగచాట్లు పడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాదరణ కల్గిన నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దక్కుతుందన్నారు. టీడీపీకి ఓటు వేస్తే ప్రస్తుతం పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు నిలుపుదల అవుతాయన్నారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తన 10 సంవత్సరాల పరిపాలనలో నియోజకవర్గంలో ప్రజలు చెప్పుకో తగిన అభివృద్ధి పనులు చేయలేకపోవటం సిగ్గుచేటన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేగా నన్ను నియోజకవర్గ ప్రజలు అఖండా మోజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జగనన్న కోసం మేమంతా సిద్ధమే

జీడీసీసీబీ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు



దింతెనపాడులోప్రచారంలో పాల్గొన్న సీతా రామాంజనేయులు

యడ్లపాడు: మండలంలోని దింతెనపాడు గ్రామంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో జగనన్న కోసం మేమంతా సిద్ధం ఇంటింటి ప్రచారం కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జీడీసీబీ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో గడపగడపకు వెళ్లి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ రెండు ఓట్లు వేసి పార్టీ నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడును అఖండ మెజార్టీ చేకూర్చాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తుమ్మలగుంట నరేంద్ర, కుడారి జాన్సన్, కుడారి దాసు, దేవరపల్లి పాలు, కుడారి అభిలాష్, కుడారి రాజేంద్ర, తుమ్మలగుంట అనిల్, కుడారి సుశీలరావు, తమ్మలగుంట ప్రభుదాసు, తుమ్మలగుంట ఆమోస్, దేవరపల్లి కేశవులు, కూడారి చంటి గోపతోటి రాజేష్ పాల్గొన్నారు.

మానవ, ప్రకృతి ప్రయోజనాలే జేవీవీ మేనిఫెస్టో

రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్



జేవీవీ పీపుల్స్ మేనిఫెస్టో బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన నాయకులు

యడ్లపాడు: మానవ, ప్రకృతి ప్రయోజనాలను చేకూర్చే మేనిఫెస్టో శ్రేయస్కారమని జేవీవీ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. యడ్లపాడు నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో జనవిజ్ఞాన వేదిక రూపొందించిన పీపుల్ మేనిఫెస్టో బుక్‌లెట్ ఆవిష్కరణ మంగళవారం జరిగింది. చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షురాలు చెరుకూరి సృజన అధ్యక్షత ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై బుక్‌లెట్‌ను జేవీవీ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం, సైన్సు అండ్ టెక్నాలజీ, పర్యావరణం, నీటివనరులు, ఆరోగ్యం, వ్యవసాయం, పర్యావరణం, విద్యారంగంపై శ్రద్ధ వంటి ప్రధాన అంశాలతో తమ మేనిఫెస్టోను రూపకల్పన చేసినట్లు వెల్లడించారు. సమాజాభివృద్ధి చిత్తశుద్ధి గల నాయకులను ఎన్నుకోవాలనే సదుద్దేశంతో ఈ మ్యానిఫెస్టోను రూపొందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జేవీవీ పల్నాడు జిల్లా అధ్యక్షులు దార్ల బుజ్జిబాబు, ప్రతినిధులు బ్రహ్మం, సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

రొంపిచర్ల: మండలంలో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాచవరం, రొంపిచర్ల, సంతగుడిపాడు, వి.రెడ్డిపాలెం, కర్లకుంట తదితర గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు, ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తిరిగి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి జగన్‌మోహన్‌రెడ్డి తోనే సాధ్యమని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నారు. మోడల్ ఈవీఎంలు చూపించి ఓటు వేసే విధానాన్ని కూడా ఓటర్లకు తెలియపరిచారు. రొంపిచర్లలో నిర్వహించిన ప్రచారంలో ఆ గ్రామ నాయకులు చపారపు గోపాల్‌రెడ్డి, పడాల చక్రారెడ్డి, గెల్లి చినకోటిరెడ్డి, గెల్లి బ్రహ్మరెడ్డి, పడాల రమణారెడ్డి, కల్లి వెంకటరెడ్డి, కల్లి పిచ్చిరెడ్డితో పాటు పలువురు గ్రామ నాయకులు పాల్గొనగా, వడ్లమూడివారిపాలెం గ్రామంలో గానుగపంట ఉత్తమ్‌రెడ్డి, అన్నెం పున్నారెడ్డి, పల్లపు అంజయ్య, బాల శ్రీనివాసరెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

అచ్చంపేట: కోనూరు గ్రామానికి చెందిన ఆరుగురు వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో పి.కుసుమకుమారికి అందజేశారు. రాజీనామాలు చేసినవారిలో వేమవరపు నాగరాజు, గుంటుపల్లి వెంకట అవినాష్, డి.బాలచటేశ్వర రావు, దర్శి ప్రశాంత్‌కుమార్, కొమ్మవరపు ఆదియ్య, ఆవుల రామకృష్ణ ఉన్నారు.

వైద్యశాల ఆవరణలో పోలీసుల బందోబస్తు

సత్తెనపల్లి: హోమ్ ఓటింగ్ ప్రక్రియలో భాగంగా ముప్పాళ్ళ మండలం మాదలలో వైఎస్సార్ సీపీ శ్రేణుల పై టీడీపీ నాయకులు రాళ్లతో దాడి చేసిన నేపథ్యంలో పట్టణం లోని ఏరియా వైద్యశాల వద్ద ఇరు పార్టీల నాయకులు బుధవారం పెద్ద ఎత్తున మోహరించారు. ఈ నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. క్షతగాత్రులను పరామర్శించేందుకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఏరియా వైద్యశాలకు రావడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సాంకేతిక విద్యపై అవగాహన అవసరం

సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్ కె.శ్రీనివాస్



కంప్యూటీర్ సీపీయూలో ఉండే వస్తువులు వాటి ఉపయోగాల గురించి వివరిస్తున్న దృశ్యం

యడ్లపాడు: సాంకేతిక విప్లవం విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రాథమిక స్థాయి నుంచే ప్రతి ఒక్కరికీ దానిపై అవగాహన అవసరం అని జనవిజ్ఞాన వేదిక నాయకులు, సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్ కె.శ్రీనివాస్ చెప్పారు. యడ్లపాడు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నారాయణ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల్లో ఆయన సాంకేతిక విభాగం నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు హాజరయ్యారు. మే ఒకటో తేదీ నుంచి కొనసాగుతున్న ఈ శిక్షణలో ప్రతివారం ఒక్కొక్క రంగంలో నిష్ణాతులను తీసుకువచ్చి విద్యార్థులకు ఆయా రంగంపై ప్రవేశం కల్పించి, వారిలోని ప్రతిభా నైపుణ్యాలను మెరుగు పరుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన కంప్యూటర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రపంచంలోని అన్ని రంగాల్లోకి చొరబడి శాసిస్తున్న కంప్యూటర్ పరిజ్ఞానాన్ని వయోపరిమితి లేకుండా సముపార్జన చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. కంప్యూటర్లో సమాచారాన్ని నిక్షిప్తం చేసే హార్డ్‌డిస్క్ డ్రైవ్ తొలిదశలో పెద్దగది వైశాల్యాన్ని ఆక్రమించేదని, శాస్త్రవేత్తల పరిశోధనల ఫలితంగా వాటిలో అనేక మార్పులు చోటు చేసుకుని నేడు అరచేతిలో ఇమిడే ఐ ఫోన్‌లా మారడమే ఇందుకు నిదర్శనమన్నారు. అనంతరం డెస్క్‌టాప్, ల్యాప్‌ట్యాప్, ట్యాబ్‌లు, కీప్యాడ్, ఆండ్రాయిడ్, ఐఫోన్ రకాలు, వాటిలో ఉండే పరికరాలు, అవి పనిచేసే తీరు, ప్రయోజనాలు, సాస్ట్‌వేర్, హార్డ్‌వేర్, మదర్ బోర్డ్, మెమరీ పరికరాలు, ప్రింటర్, కీబోర్డ్, మౌస్, మానిటర్ సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్‌లకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో యడ్లపాడు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కేతా రామబ్రహ్మం, ఆరే వంశీ, పీఆర్ విజ్ఞాన కేంద్రం సభ్యులు నూతలపాటి కాళిదాసు, నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ చెరుకూరి సృజన తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు

వినుకొండ రూరల్ సీఐ సుధాకర్



వినుకొండ రూరల్ సీఐ సుధాకర్

శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రజలందరూ సహకరించాలని వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్ కోరారు. బుధవారం స్థానిక పోలీసు స్టేషనులో ఎన్నికల నేపథ్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వినుకొండ రూరల్ సీఐ సుధాకర్ మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గంలో 299 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాలు మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. వినుకొండ రూరల్ పరిధిలోని అన్నీ పోలీసు స్టేషను పరిధిలో పోలింగ్ కేంద్రాల్లో 90 శాతం వరకు సీసీ కెమెరాలు అమర్చినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల మేర కనిపించేలా నాణ్యత కల్గిన సీసీ కెమెరాలు అమర్చినట్లు సీఐ వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో ఇరు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు సంయమనం పాటించి ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇరుపార్టీలకు చెందిన నాయకులపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. రౌడీ షీటర్స్ పై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. గ్రామాల్లో పోలీసు నిఘా పటిష్ఠంగా ఉందని, ఎన్నికల రోజున కేంద్ర బలగాలచే పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆయనతో పాటు ఎస్సై చల్లా సురేష్,రైటరు శ్రీనివాసరావు,శివ తదితరులు ఉన్నారు.

ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- పీసపాడు, పారుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



పీసపాడు(క్రోసూరు): ఐదేళ్లలో అభివృద్ధి చేసిన తనను ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని ప్రగతిబాట పట్టిస్తానని పెదకూరపాడు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండలం పీసపాడు,పారుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈమేరకు స్థానికులనుంచి నంబూరుకు అపూర్వ ఆదరణ లభించింది. బాణ సంచా, పూలవర్షంతో స్వాగతం పలికారు. వందలాదిగా తరలివచ్చి తమ మద్దతు తెలిపారు. మళ్లీ జగన్ సీఎం కావాలని ఎమ్మెల్యేగా శంకరరావు గెలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహకారంతో ప్రతి గ్రామంలో సచివాలయం, సీసీ రోడ్లు నిర్మించామన్నారు. ఇంటింటికి కుళాయిల ద్వారా సురక్షిత మంచినీరు అందించేందుకు జలజీవన్ మిషన్ పనులు చేపడుతున్నామన్నారు. నిన్నటి వరకు వాలంటీర్లను తిట్టిన చంద్రబాబు.. ఇప్పుడు వారికి జీతాలు పెంచుతామని చెబుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబుకు అధికారం కట్టబెడితే జన్మభూమి కమిటీల అరాచకాలు ప్రారంభమవుతాయన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

వైఎస్సార్సీపీలోకి క్రోసూరు టీడీపీ నాయకుడు

క్రోసూరుకు చెందిన టీడీపీ నాయకుడు 13వవార్డు మెంబర్ గోకనా శ్రీనివాసరావు వైఎస్సార్సీపీలో చేరారు.

కూటమికి ఓటమి భయం పట్టింది

- మంత్రి అంబటి రాంబాబు
- పెదనెమలి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం
- ఘన స్వాగతం పలికిన ప్రజలు, పార్టీ శ్రేణులు



పెదనెమలిపురిలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి అంబటి

రాజుపాలెం: కూటమికి ఓటమి భయం పట్టుకుంది. ఈ సారి కూడా అధికారంలోకి రాకపోతే కొడుకు లోకేశ్ భవితవ్యం అంధకారమౌతుందని అడ్డదారిలో అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రజలు కూటమి నేతలకు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కొటనెమలిపురి, పెదనెమలిపురి, శ్రీనివాస్‌నగర్‌లలో మంత్రి అంబటి స్థానిక నాయకులతో కలసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోటనెమలిపురిలో అంబటికి అపూర్వ ఆదరణ లభించింది.

స్థానిక మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. తీన్మార్ డప్పులు, డీజేలతో గ్రామం జగన్ నామ స్మరణతో మారుమోగింది. ప్రచార రథంపై గ్రామంలోని ప్రధాన వీధుల్లో అంబటి పర్యటించారు. పెదనెమలిపిరి, శ్రీనివాస్‌నగర్‌లలో ప్రచారం విజయవంతంగా సాగింది. ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా పిల్లలు, వృద్ధులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మెరుగైన జీవనానికి భరోసా కల్పించేలా సీఎం జగన్ మేనిఫేస్టోను రూపొందించారన్నారు. సంక్షేమ సారథి జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే సంక్షేమం కొనసాగుతుందని, పింఛన్లు నేరుగా ఇంటికే వస్తాయని తెలిపారు.

క్లుప్తంగా

ఘనంగా రెడ్‌క్రాస్ దినోత్సవం



నరసరావుపేట ఈస్ట్: జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలోని వారికి పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, లింగంగుంట్లలోని ప్రభుత్వాసుపత్రిలో త్వరలో రెడ్ క్రాస్ సంస్థ బ్లడ్ సెంటర్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. విపత్తుల సమయంలో రక్తదానం, వైద్యసేవలు అందించటంలో రెడ్‌క్రాస్ సంస్థ ముందుంటుందని వివరించారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా వైస్‌చైర్మన్ పి.వి.ఎం.శరత్ బాబు, మేనేజింగ్ కమిటీ సభ్యులు కె.ఎం.ఎస్.వి.శ్రీనివాస గుప్త, డాక్టర్ సృజన, డాక్టర్ రహంతుల్లా పాల్గొన్నారు.

లబ్ధి కలిగితేనే ఓటేయండన్న ఏకైక సీఎం జగనన్నే

నాదెండ్ల: మీ కుటుంబానికి నా వల్ల లబ్ధి కలిగితేనే నాకు ఓటేయండని అడుగుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని చిలకలూరిపేట మార్కెట్‌యార్డు చైర్మన్ గొంటు శ్రీనివాసరెడ్డి చెప్పారు. చందవరం గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి గ్రామ పార్టీ నాయకులతో కలిసి ప్రజలకు కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్ళ వైఎస్సార్ సీపీ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. ఐదేళ్ల పాలనలో గ్రామానికి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ సుమారు రూ.20 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ మస్తాన్‌వలి, ఎంపీటీసీ ప్రభావతి, ఉపసర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ప్రభాకరరెడ్డి, మస్తాన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు

చిలకలూరిపేట: మండలంలోని దండమూడి గ్రామానికి చెందిన 20 టీడీపీ కుటుంబాల వారు ఆ పార్టీని వీడి బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ టీడీపీ నాయకులు కనపర్తి గోవిందు, మద్దు సాగర్‌లతో పాటు చేరిన 20 కుటుంబాల వారికి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ టీడీపీ పెత్తందారి విధానాలు నచ్చక ఆ పార్టీని వీడినట్లు చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరినట్లు వివరించారు. పార్టీ విజయం సాధించేందుకు తమవంతు కృషి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు జరుగుల వెంకట్రావు, చప్పిడి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగ తెగిపడి రెండు గొర్రెలు మృత్యువాత

నాదెండ్ల: విద్యుత్ తీగ తెగిపడటంతో రెండు గొర్రెలు మృత్యువాత పడిన సంఘటన మండల కేంద్రమైన నాదెండ్ల శివారు జాష్టివారిపాలెం గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. బాధిత రైతు మేకల శివయ్య తెలిపిన వివరాల మేరకు మంగళవారం రాత్రి వర్షంతో కూడిన భారీ ఈదురుగాలులకు విద్యుత్ తీగ తెగి గొర్రెల మందపై పడింది. దీంతో రెండు గొర్రెలు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. సుమారు వీటి విలువ రూ.40 వేల వరకూ ఉంటుందని బాధిత రైతు వాపోయాడు.

ప్రశాంతంగా హోం ఓటింగ్ ప్రక్రియ

సత్తెనపల్లి: నియోజకవర్గంలో హోం ఓటింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలోని సత్తెనపల్లిటౌన్, సత్తెనపల్లి రూరల్, ముప్పాళ్ళ, రాజుపాలెం, నకరికల్లు మండలాల్లో 133 మందికి 107 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దివ్యాంగులు 130 మందికి 115 మంది ఓటు వేశారని సత్తెనపల్లి ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి వి.మురళీకృష్ణ తెలిపారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియను జిల్లా ట్రైనీ కలెక్టర్ ఆర్.కల్పశ్రీ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ముప్పాళ్ళ: మండలంలో బుధవారం నిర్వహించిన హోంఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. ముప్పాళ్ళ, మాదల గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రక్రియను తహసీల్దార్ సింగారావు పరిశీలించారు.సెక్టోరల్ ఆఫీసర్లుగా జయరామిరెడ్డి, రూపవతి వ్యవహరించారు.

వైద్యశాల ఆవరణలో పోలీసుల బందోబస్తు

సత్తెనపల్లి: హోం ఓటింగ్ ప్రక్రియలో భాగంగా ముప్పాళ్ళ మండలం మాదలలో వైఎస్సార్ సీపీ శ్రేణుల పై టీడీపీ నాయకులు రాళ్లతో దాడి చేసిన నేపథ్యంలో పట్టణం లోని ఏరియా వైద్యశాల వద్ద ఇరు పార్టీల నాయకులు బుధవారం పెద్ద ఎత్తున మోహరించారు. ఈ నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. క్షతగాత్రులను పరామర్శించేందుకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఏరియా వైద్యశాలకు రావడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైఎస్సార్ సీపీ హ్యాట్రిక్ సాధించడం ఖాయం

- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి
- తొమ్మిదోవార్డులో ప్రచారం చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి



తొమ్మిదో వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణంలోని తొమ్మిదో వార్డులో పర్యటించారు. వార్డులోని మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. వార్డు నాయకులతో కలిసి ప్రచార రథంపై నుంచి సాంబశివరావుపేట, శ్రీనివాసనగర్, గిరిజన కాలనీ, తాళ్లూరి నగర్‌లలో పర్యటించారు. వీధుల వెంట నిలబడిన ఓటర్లకు నమస్కరించి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. శ్రీ సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు వార్డు నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ ఎస్.ఎ.హనీఫ్, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ కౌన్సిలర్ పాలపర్తి వెంకటేశ్వరరావు, నాయకులు గాలం కోటేశ్వరరావు, కొమ్మసాని కమలాకరరెడ్డి, త్రిపురారెడ్డి, బైరబోయిన వెంకటేశ్వర్లు, పాలపర్తి సామ్రాజ్యం, షేక్ సుభాని, చాంద్‌బాషా, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, డేవిడ్ మాస్టారు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ సుస్మితారెడ్డి ఎన్నికల ప్రచారం

రొంపిచర్ల: రాష్ట్రంలో వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలు లబ్ధిపొందారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి సుస్మితారెడ్డి అన్నారు. మండలంలోని వడ్లమూడివారిపాలెం, నల్లగార్లపాడు గ్రామాల్లో బుధవారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సాగుతున్న ప్రజారంజక పాలనతో ప్రభుత్వంపై ఆదరణ పెరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రజలకు మేలు చేసే సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి రెండవసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. గ్రామాలకు వెళ్లిన డాక్టర్ సుస్మితారెడ్డికి గ్రామస్తులు ఎదురేగి స్వాగతం పలికారు. అలాగే సంతగుడిపాడు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తనయుడు వెంకట్ తరుణ్ సిద్ధార్థరెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద పూజలు చేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి



నల్లగార్లపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ సుస్మితారెడ్డి

వలంటీర్లు కావాలంటే జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలి

నరసరావుపేట: వలంటీర్లు వ్యవస్థ కావాలంటే రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. బుధవారం రాత్రి పట్టణంలోని ఐదోవార్డు క్రిస్టియన్‌పాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార రథంపై వార్డులోని ప్రతి వీధి తిరుగుతూ పార్లమెంటు అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, తనను గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా ప్రచార రథంపై నుంచి ఓటర్లతో మాట్లాడుతూ పింఛన్లు గత రెండు నెలల నుంచి తీసుకునేందుకు వృద్ధులు, దివ్యాంగులు చాలా ఇబ్బందిపడుతున్నారన్నారు. ప్రభుత్వం అమలుచేసే పథకాలు ఇళ్లవరకు అందాలంటే వలంటీర్లు కావాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పేదవాళ్లను రక్షించే రక్షకుడని పేర్కొన్నారు. అందరూ ఒకసారి ఆలోచించి ఆయనను గెలిపించుకోవాలని కోరారు. స్థానిక చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, నాయకులు కాకుమాను మంగపతిరెడ్డి, మల్లెల అశోక్, పంగులూరి విజయకుమార్, కుక్కల పౌలు, ద్వారక పాల్గొన్నారు.

సాంకేతిక విద్యపై అవగాహన అవసరం

సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్ కె.శ్రీనివాస్

యడ్లపాడు: సాంకేతిక విప్లవం విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రాథమిక స్థాయి నుంచే ప్రతి ఒక్కరికీ దానిపై అవగాహన అవసరం అని జనవిజ్ఞాన వేదిక నాయకులు, సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్ కె.శ్రీనివాస్ చెప్పారు. యడ్లపాడు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నారాయణ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల్లో ఆయన సాంకేతిక విభాగం నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు హాజరయ్యారు. మే ఒకటో తేదీ నుంచి కొనసాగుతున్న ఈ శిక్షణలో ప్రతివారం ఒక్కొక్క రంగంలో నిష్ణాతులను తీసుకువచ్చి విద్యార్థులకు ఆయా రంగంపై ప్రవేశం కల్పించి, వారిలోని ప్రతిభా నైపుణ్యాలను మెరుగు పరుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన కంప్యూటర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రపంచంలోని అన్ని రంగాల్లోకి చొరబడి శాసిస్తున్న కంప్యూటర్ పరిజ్ఞానాన్ని వయోపరిమితి లేకుండా సముపార్జన చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. కంప్యూటర్లో సమాచారాన్ని నిక్షిప్తం చేసే హార్డ్‌డిస్క్ డ్రైవ్ తొలిదశలో పెద్ద గది వైశాల్యాన్ని ఆక్రమించేదని, శాస్త్రవేత్తల పరిశోధనల ఫలితంగా వాటిలో అనేక మార్పులు చోటు చేసుకుని నేడు అరచేతిలో ఇమిడే ఐ ఫోన్‌లా మారడమే ఇందుకు నిదర్శనమన్నారు. అనంతరం డెస్క్‌టాప్, ల్యాప్‌ట్యాప్, ట్యాబ్‌లు, కీప్యాడ్, ఆండ్రాయిడ్, ఐఫోన్ రకాలు, వాటిలో ఉండే పరికరాలు, అవి పనిచేసే తీరు, ప్రయోజనాలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, మదర్ బోర్డ్, మెమరీ పరికరాలు, ప్రింటర్, కీబోర్డ్, మౌస్, మానిటర్ సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్‌లకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో యడ్లపాడు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కేతా రామబ్రహ్మం, ఆరే వంశీ, పీఆర్ విజ్ఞాన కేంద్రం సభ్యులు నూతలపాటి కాళిదాసు, నారాయణ ఇంగ్లిష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ చెరుకూరి సృజన తదితరులు పాల్గొన్నారు.



కంప్యూటర్ సీపీయూలో ఉండే వస్తువులు వాటి ఉపయోగాల గురించి వివరిస్తున్న దృశ్యం

మానవ, ప్రకృతి ప్రయోజనాలే జేవీవీ మేనిఫెస్టో

రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్

యడ్లపాడు: మానవ, ప్రకృతి ప్రయోజనాలను చేకూర్చే మేనిఫెస్టో శ్రేయస్కరమని జేవీవీ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. యడ్లపాడు నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో జనవిజ్ఞాన వేదిక రూపొందించిన పీపుల్ మేనిఫెస్టో బుక్‌లెట్ ఆవిష్కరణ మంగళవారం జరిగింది. చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షురాలు చెరుకూరి సృజన అధ్యక్షత ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై బుక్‌లెట్‌ను జేవీవీ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం, సైన్సు అండ్ టెక్నాలజీ, పర్యావరణం, నీటివనరులు, ఆరోగ్యం, వ్యవసాయం, పర్యావరణం, విద్యారంగంపై శ్రద్ధ వంటి ప్రధాన అంశాలతో తమ మేనిఫెస్టోను రూపకల్పన చేసినట్లు వెల్లడించారు. సమాజాభివృద్ధి చిత్తశుద్ధి గల నాయకులను ఎన్నుకోవాలనే సదుద్దేశంతో ఈ మ్యానిఫెస్టోను రూపొందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జేవీవీ పల్నాడు జిల్లా అధ్యక్షులు దార్ల బుజ్జిబాబు, ప్రతినిధులు బ్రహ్మం, సభ్యులు పాల్గొన్నారు.



జేవీవీ పీపుల్స్ మేనిఫెస్టో బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన నాయకులు

ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పీసపాడు, పారుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



పీసపాడు(క్రోసూరు): ఐదేళ్లలో అభివృద్ధి చేసిన తనను ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని ప్రగతిబాట పట్టిస్తానని పెదకూరపాడు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండలం పీసపాడు,పారుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈమేరకు స్థానికులనుంచి నంబూరుకు అపూర్వ ఆదరణ లభించింది. బాణ సంచా, పూలవర్షంతో స్వాగతం పలికారు. వందలాదిగా తరలివచ్చి తమ మద్దతు తెలిపారు. మళ్లీ జగన్ సీఎం కావాలని ఎమ్మెల్యేగా శంకరరావు గెలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహకారంతో ప్రతి గ్రామంలో సచివాలయం, సీసీ రోడ్లు నిర్మించామన్నారు. ఇంటింటికి కుళాయిల ద్వారా సురక్షిత మంచినీరు అందించేందుకు జలజీవన్ మిషన్ పనులు చేపడుతున్నామన్నారు. నిన్నటివరకు వాలంటీర్లను తిట్టిన చంద్రబాబు.. ఇప్పుడు వారికి జీతాలు పెంచుతామని చెబుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబుకు అధికారం కట్టబెడితే జన్మభూమి కమిటీల అరాచకాలు ప్రారంభమవుతాయన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాజధానిలో ఒక్క కంపెనీ తీసుకురాని చంద్రబాబు ఇప్పుడు పెదకూరపాడులో ఐటీ కంపెనీ తెస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ని గెలిపించాలని కోరారు.

ధర్మయుద్ధంలో గెలిచేది-నిలిచేది జగనన్నే

- ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్
- సంక్షేమ పథకాలు కొనసాగాలి
- ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు
- చిలకలూరిపేట మండలంలోని నాలుగు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

చిలకలూరిపేట: రానున్న ఎన్నికల ధర్మయుద్ధంలో గెలిచేది, నిలిచేది ప్రజా సంక్షేమ ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ తెలిపారు. చిలకలూరిపేట మండలంలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడుతో కలిసి గోవిందపురం, కావూరు, లింగంగుంట్ల, దండమూడి గ్రామాల్లో పర్యటించారు. పార్టీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, తమ గ్రామానికి వచ్చిన నేతలకు అపూర్వ స్వాగతం పలికారు. నాయకులు పూలహారాలు వేయగా, మహిళలు హారతులు ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ముందుగా ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రార్థనలు, ఆలయాల్లో పూజలు నిర్వహించి ప్రచార పర్వాన్ని ప్రారంభించారు. అవ్వాతాతల్ని ప్రేమగా పలకరిస్తూ..ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ఆయా గ్రామాల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల లబ్ధి వివరాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రచార విజయరథంపై ఎక్కి రోడ్‌షోలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ పలు రాజకీయ పార్టీలతో పొత్తులు పెట్టుకుని, టీడీపీ నేత చంద్రబాబు మరోమారు రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు తన శక్తియుక్తులు ప్రయోగిస్తున్నారని వెల్లడించారు.

కూటమి నేతల బూటకపు మాటల్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాల్ని చూసి వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న సంక్షేమ పథకాలను రూపొందించి, పారదర్శకంగా అమలు చేశారన్నారు. కోవిడ్ సమయంలోనూ ఏ రాష్ట్రంలోని లేని విధంగా వలంటీర్ల వ్యవస్థతో దేశంలోనే అత్యధిక సేవలు అందించిన రాష్ట్రంగా ప్రశంసలు అందుకున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. అయితే 40 ఏళ్ల రాజకీయ అనుభవం, 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలు చెప్పుకోదగ్గ ఏ ఒక్క పథకమైనా బాబూ అందించాడా అంటూ ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి చేసిన జగన్ ట్రాక్‌తో టీడీపీ చంద్రబాబు ట్రాక్‌ను సరిపోల్చుకోవాలన్నారు. తమకు మేలు చేసిన సీఎం జగన్‌కు మద్దతుగా అంతా నిలవాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై తమ రెండు ఓట్లు వేసి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ప్రచార రథంపై ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు

పోస్టల్ కాలనీలో ఎన్నికల ప్రచారం

నరసరావుపేట రూరల్: ప్రతి ఇంటికి మేలు చేసిన జగనన్నకు ఎన్నికల్లో అండగా నిలవాలని మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పోస్టల్‌కాలనీ సాయితిరుమల అపార్ట్‌మెంట్ ప్రాంతానికి చెందిన వైఎస్సార్ సీపీ అభిమానులు బుధవారం పోస్టల్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ పి.అనిల్ కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఐదేళ్లలో సీఎం జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్ సీపీకి అవకాశం ఇవ్వాలని తెలిపారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా జగనన్న పాలన సాగిందని, ప్రతి ఇంటికి నేరుగా ప్రభుత్వ పథకాలు అందించారని గుర్తుచేశారు. పోస్టల్ కాలనీలో రోడ్లు, డ్రైయిన్‌లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆధ్వర్యంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు న్యాయవాది మందాది వెంకటేశ్వర రెడ్డి, యేరువ నాగిరెడ్డి, వేమారెడ్డి, అనురాధా రెడ్డి, సింగారెడ్డి వెంకటరెడ్డి, గజ్జల బ్రహ్మారెడ్డి, దొడ్డా హనుమంతా రెడ్డి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.



పోస్టల్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ అభిమానులు

గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

రొంపిచర్ల: మండలంలో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాచవరం, రొంపిచర్ల, సంతగుడిపాడు, వి.రెడ్డిపాలెం, కర్లకుంట తదితర గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు, ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తిరిగి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి జగన్‌మోహన్‌రెడ్డి తోనే సాధ్యమని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నారు. మోడల్ ఈవీఎంలు చూపించి ఓటు వేసే విధానాన్ని కూడా ఓటర్లకు తెలియపరిచారు. రొంపిచర్లలో నిర్వహించిన ప్రచారంలో ఆ గ్రామ నాయకులు చపారవు గోపాల్‌రెడ్డి, పడాల చక్రారెడ్డి, గెల్లి చినకోటిరెడ్డి, గెల్లి బ్రహ్మరెడ్డి, పడాల రమాణారెడ్డి, కల్లి వెంటకరెడ్డి, కల్లి పిచ్చిరెడ్డితో పాటు పలువురు గ్రామ నాయకులు పాల్గొనగా, వడ్లమూడివారిపాలెం గ్రామంలో గానుగపంట ఉత్తమ్‌రెడ్డి, అన్నెం పున్నారెడ్డి, పల్లపు అంజయ్య, బాల శ్రీనివాస రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పెత్తందార్ల పార్టీ టీడీపీని నమ్మవద్దు

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- పేదల పార్టీ వైఎస్సార్ సీపీ

శావల్యాపురం: పేద బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి పాటు పడేది వైఎస్సార్ సీపీ అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ పేదల సంక్షేమ పథకాలు అందాలంటే ప్రజల ఆశీస్సులతో పాటు అఖండ మోజార్టీతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించాలన్నారు. అర్హత ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు పార్టీలకు కులమతాలకు అతీతంగా మంజూరు చేసినట్లు తెలిపారు. పేదల పార్టీ వైఎస్సార్ సీపీ అని పెత్తనం దార్ల పార్టీ తెలుగుదేశం పార్టీ, నమ్మవద్దన్నారు. టీడీపీ పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు గతంలో 600 హామీలు ఇచ్చాడని వాటిని అమలు చేయటంతో పూర్తి స్థాయిలో విఫలం అయ్యాడని అన్నారు. మరలా నూతన పథకాల పేరుతో ప్రజలను మోసం చేయడానికి చంద్రబాబు నాయుడు అబద్ధాలు చెప్పి అధికారం కోసం ఆగచాట్లు పడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాదరణ కల్గిన నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దక్కుతుందన్నారు. టీడీపీకి ఓటు వేస్తే ప్రస్తుతం పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు నిలుపుదల అవుతాయన్నారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తన 10 సంవత్సరాల పరిపాలనలో నియోజకవర్గంలో ప్రజలు చెప్పుకో తగిన అభివృద్ధి పనులు చేయలేకపోవటం సిగ్గుచేటన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేగా నన్ను నియోజకవర్గ ప్రజలు అఖండా మోజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



బొందిలిపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు

జగనన్న కోసం మేమంతా సిద్ధమే

జీడీసీసీబీ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు

యడ్లపాడు: మండలంలోని దింతెనపాడు గ్రామంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో జగనన్న కోసం మేమంతా సిద్ధం ఇంటింటి ప్రచారం కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జీడీసీపీబీ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో గడపగడపకు వెళ్లి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ రెండు ఓట్లు వేసి పార్టీ నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడును అఖండ మెజార్టీ చేకూర్చాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తుమ్మలగుంట నరేంద్ర, కుడారి జాన్సన్, కుడారి దాసు, దేవరపల్లి పౌలు, కుడారి అభిలాష్, కుడారి రాజేంద్ర, తుమ్మలగుంట అనిల్, కుడారి సుశీలరావు, తమ్మలగుంట ప్రభుదాసు, తుమ్మలగుంట ఆమోస్, దేవరపల్లి కేశవులు, కూడారి చంటి గోపతోటి రాజేష్ పాల్గొన్నారు.



దింతెనపాడులోప్రచారంలో పాల్గొన్న సీతా రామాంజనేయులు

పోలింగ్ కేంద్రాల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు

వినుకొండ రూరల్ సీఐ సుధాకర్

శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రశాతంమైన వాతావరణంలో జరిగేలా ప్రజలందరూ సహకరించాలని వినుకొండ రూరల్ సీఐ ఉప్పు టూరి సుధాకర్ కోరారు. బుధవారం స్థానిక పోలీసు స్టేషనులో ఎన్నికల నేపథ్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వినుకొండ రూరల్ సీఐ సుధాకర్ మాట్లాడుతూ విను కొండ నియోజకవర్గంలో 299 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాలు మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. వినుకొండ రూరల్ పరిధిలోని అన్నీ పోలీసు స్టేషను పరిధిలో పోలింగ్ కేంద్రాల్లో 90 శాతం వరకు సీసీ కెమెరాలు అమర్చినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల మేర కనిపించేలా నాణ్యత కల్గిన సీసీ కెమెరాలు అమర్చినట్లు సీఐ వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో ఇరు పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు సంయమనం పాటించి ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే అటు వంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇరుపార్టీలకు చెందిన నాయకులపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. రౌడీ షీటర్స్ పై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. గ్రామాల్లో పోలీసు నిఘా పటిష్ఠంగా ఉందని, ఎన్నికల రోజున కేంద్ర బలగాలచే పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆయనతో పాటు ఎస్సై చల్లా సురేష్,రైటరు శ్రీనివాసరావు,శివ తదితరులు ఉన్నారు.



వినుకొండ రూరల్ సీఐ సుధాకర్

వైఎస్సార్ సీపీలోకి వలసలు..

సత్తెనపల్లి: సత్తెనపల్లి మండలం గోగులపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నుంచి నలుగురు నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఈమేరకు వారు బుధవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు సమక్షంలో చేరారు.



ఫ్యాన్ గుర్తు పై రెండు ఓట్లు వేద్దాం..
మన జగనన్న ప్రభుత్వాన్ని మళ్ళీ తీసుకువద్దాం...





డా॥ శ్రీ పి.అనిల్‌కుమార్ యాదవ్
వైఎస్సార్‌సీపీ నరసరావు పేట పార్లమెంటు అభ్యర్థి

నా మార్క్ అభివృద్ధికి ఇవే ప్రత్యేక్ష సాక్ష్యాలు

మీకు మరియు మీ కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక నమస్కారాలు

2019లో మీరు అందరూకలిసి, నాకు అన్ని విధిలుగా మద్దతుగా నిలబడి నన్ను గెలిపించారు. మీ సహకారం మరువలేనిది. అందుకు, మీ అందరికీ మరోసారి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న మన వినుకొండని, అన్ని వసతులు ఉన్న బంగారు కొండగా చేయాలనే ధృడ సంకల్పంతో, నిరంతరం ఇక్కడే ఉంటూ, అందరికీ అందు బాటులో ఉంటూ, దశాబ్దాలుగా ఉన్న సమస్యలను ధైర్యంగా, చిత్తశుద్ధితో ఈ ఐదేళ్లలో పరిష్కరించుకుంటూ వచ్చాను.

అభివృద్ధి మాటల్లో కాదు చేతల్లో, కళ్ళకి కనపడేలా చూపించాలి అనేలా పట్టణంలోని సింగర్ చెరువుని అభివృద్ధి చేసి మంచినీళ్ల కొరత తీర్చాను. మంచి నీళ్లు ఇవ్వటం కోసం 11లక్షల లీటర్ల సామర్ధ్యం కలిగిన వాటర్ ట్యాంక్ కట్టించాను. వినుకొండ కొండ పైకి ఘాట్ రోడ్డు నిర్మాణం చేశాను. నూజండ్ల రోడ్డు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం, NSP కాలువకు ఇరువైపులా బ్రహ్మాండంగా సిమెంట్ రోడ్లువేసాను. మున్సిపాలిటీకి ఆదాయం వచ్చేలా షాపింగ్ కంప్లెక్స్‌లు కట్టాను. ట్రాఫిక్ సమస్య లేకుండా రోడ్లు పెద్దవి చేశాను. పేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు ఇచ్చాము. డిగ్రీ కాలేజీ అభివృద్ధి, గ్రామాలలో పాఠశాలల ఆధునీకరణ చేశాము. నూజండ్ల మండలంలో బ్రిడ్జి నిర్మాణం, పట్టణ ఆరోగ్య కేంద్రం కట్టాము. పట్టణంలో, గ్రామాల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, మంచి నీళ్ల పైపు లైన్లు వేసాము. స్మశానాలను అభివృద్ధి చేశాము. అర్బన్ హెల్త్ సెంటర్స్, మల శుద్ధి కేంద్రం, చెత్త రవాణా కేంద్రం కట్టాము. గ్రామాలలో నూతన సచివాలయాల భవనాలు, రైతు భరోసా కేంద్రాలు కట్టాము.

గ్రామాలలో సిమెంట్ రోడ్లు, గ్రావెల్ రోడ్లు వేశాము. గ్రామాల మధ్య రాకపోకలకు బ్రిడ్జి నిర్మాణాలు చేశాము, కొంకేరు వాగు మీద 5 కోట్లతో బ్రిడ్జి కట్టాము. తారు రోడ్లు వేశాము. కల్వర్టర్లు కట్టాము, కొత్త బోర్లు వేశాము. రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ కట్టాము. మండల ఆఫీస్ బిల్డింగ్ లు కట్టాము. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లు, బల్క్ మిల్క్ సెంటర్లు ఏర్పాటుచేశాము. లో వోల్టేజి సమస్య లేకుండా చెయ్యటానికి విద్యుత్ సబ్ స్టేషన్ కట్టాము, కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశాము.

త్రాగునీరు శాశ్వత పరిష్కారం కోసం 161కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వంద పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది. ముస్లిం మైనారిటీ గురుకుల పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో, మరెన్నో అభివృద్ధి పనులు చేశాను. ఈ 5 సంవత్సరాల్లో అని సంతోషంగా, గర్వంగా చెబుతున్నాను. అంతే కాదు నేను చేసిన అభివృద్ధి పనులను మరియు గ్రామాలలో జరిగిన సంక్షేమం మీద 200 పేజీల పుస్తకం, ఫోటోలు, అమౌంట్‌లతో సహా వేయించి, మీ అందరికి చేరేలా చేసి నా జవాబుదారీతనాన్ని నిరూపించుకున్నాను. చేపలచెరువుల ఆదాయం గ్రామాలకే వచ్చేలా చేశాను. అగ్రహార భూములు కబ్జాల నుండి విడిపించేలా రీ సర్వే చేయించాను. ముస్లిం మైనారిటీల భూములకు హక్కు కల్పించేలా చేశాను. కుల, మత, వర్గాలు, పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు అందరికి అందించాము. గడప గడపకి తిరిగి మీ బాగోగులు తెలుసుకున్నాను. ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారు మన వినుకొండ అభివృద్ధికి బాగా సహకరించారు.

రాబోయే 5 ఏళ్లలో మన వినుకొండ అభివృద్ధి లో భాగంగా నాకు మంచి ప్రణాళిక ఉంది.

100 కోట్లతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేస్తాం, ఆక్సిడెంట్ బారిన పడిన వారి కోసం ట్రామా సెంటర్ కూడా ఏర్పాటుచేస్తాం. అలాగే ఈపూరు మండలం, నూజండ్ల మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తి చేస్తాము. 3300 కోట్ల నిధులతో వరికెపూడిశెల ప్రాజెక్ట్ పూర్తి చేసి బొల్లాపల్లి మండలానికి సాగునీరు, తాగునీరు అందిస్తాము. సాగర్ జలాలను పైపులైన్ల ద్వారా బొల్లాపల్లి గ్రామాలకు నీళ్లు ఇవ్వటానికి జగన్ మోహన్‌రెడ్డి గారు హామీ ఇచ్చారు, పూర్తి చేస్తాము. రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం పూర్తి చేసి, కొండ పైకి తారు రోడ్డు వేస్తాము. గిరిప్రదక్షణ రోడ్డు కూడా పూర్తి చేస్తాము. ముస్లిం మైనారిటీల గురుకుల పాఠశాల కడతాము, దాని దగ్గర్లో షాదీఖానా కూడా కడతాము. NSP స్థలంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తాము. కోర్టు కేసులతో పోరాడి స్టేడియం నిర్మాణం పూర్తిచేస్తాను. ఏనుగుపాలెం రోడ్డు అండర్ పాసింగ్ బ్రిడ్జి పనులు త్వరలో మొదలు పెడతాము, అనుమతులు వచ్చాయి. వెల్లటూరు రోడ్డులో 120 ఎకరాలలో పెద్ద పార్కు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ కడతాము. మరి జలజీవన్ మిషన్ ద్వారా నియోజక వర్గంలోని అన్ని గ్రామాలలో, ప్రతి ఇంటికి పైపు లైన్ ద్వారా మంచినీరు ఇచ్చేలా చేస్తాము. నాగిరెడ్డిపల్లి నుండి అందుగులపాడు గ్రామాలను కలిపేలా 15కోట్లతో బ్రిడ్జి నిర్మాణం, ఇటుపక్క పువ్వాడ నుండి గోకనకొండ గ్రామాలను కలుపుతూ 15కోట్లతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తాము. గుండ్లకమ్మ నది పై 15కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు వచ్చాయి, అది కూడా పూర్తి చేస్తాము.

ఈ విధంగా రాబోయే 5 ఏళ్లలో ఏమి చెయ్యాలో పూర్తి అవగాహనతో ఉన్నాను. మే 13వ తారీఖు, పోలింగ్ రోజు, ఆ ఒక్క రోజు గట్టిగా నిలబడి నాకు అండగా ఉంటే, రాబోయే మరో 5 ఏళ్ళు కూడా, మీ కోసం మరియు మన వినుకొండ కోసం, సేవకుడిగా పని చేస్తా, ఒక సైనికుడిగా కాపు కాస్తా అని నేను మీకు హామీ ఇస్తున్నాను. మేము వినుకొండ వాళ్ళం అని మన ఊరు గురించి గొప్పగా, గర్వంగా చెప్పుకునేలా చేస్తాను, అసెంబ్లీలో మనగళం వినిపిస్తాను. కాబట్టి నా జన్మభూమి ఈ వినుకొండ గడ్డ రుణం తీర్చుకోవటానికి, దయచేసి మీ విలువైన ఓటును, ఫ్యాన్ గుర్తుమీద ఓటు వేసి మరొక్క అవకాశం ఇవ్వమని మీ కుటుంబ సభ్యులను అందరినీ మనస్ఫూర్తిగా చేతులు జోడించి కోరుకుంటున్నాను.

మీ... బొల్లా బ్రహ్మనాయుడు

ఎలక్ట్రానిక్ ఓటింగ్ బ్యాలెట్ నమూనా

వరుస సంఖ్య	అభ్యర్థి పేరు	ఫోటో	గుర్తు	
1.				
2.				
3.	బొల్లా బ్రహ్మనాయుడు			
4.				
5.				
6.				
7.				
8.				

వినుకొండ నియోజకవర్గ ఓటరు మహాశయులకు విజ్ఞప్తి

బొల్లా బ్రహ్మనాయుడు అను నేను
వినుకొండ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
అసెంబ్లి అభ్యర్థిగా పోటీ చేయుచున్నాను.
కనుక తమ అమూల్యమైన, పవిత్రమైన ఓటును
3వ నెంబరులో ఉన్న ఫ్యాన్ గుర్తు పై వేసి
అఖండ మెజారిటీతో నన్ను గెలిపించ ప్రార్ధన...

ఎన్నికల తేది : 13-05-2024 (సోమవారం)

VOTE FOR SL. NO. 3



ఫ్యాను గుర్తుకే మన ఓటు



సదా మీ సేవలో...

బొల్లా బ్రహ్మనాయుడు

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
వినుకొండ నియోజకవర్గ అసెంబ్లి అభ్యర్థి



అలోచించండి.. ఆశీర్వదించండి..
అభివృద్ధి కొనసాగించడానికి సహకరించండి....
ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం..
వినుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా నడిపించుకుందాం...

వినుకొండ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ

క్లుప్తంగా

ఘనంగా రెడ్‌క్రాస్ దినోత్సవం



నరసరావుపేట ఈస్ట్: జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలోని వారికి పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, లింగంగుంట్లలోని ప్రభుత్వాసుపత్రిలో త్వరలో రెడ్‌క్రాస్ సంస్థ బ్లడ్ సెంటర్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. విపత్తుల సమయంలో రక్తదానం, వైద్యసేవలు అందించటంలో రెడ్‌క్రాస్ సంస్థ ముందుంటుందని వివరించారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా వైస్‌చైర్మన్ పి.వి.ఎం.శరత్ బాబు, మేనేజింగ్ కమిటీ సభ్యులు కె.ఎం.ఎస్.వి.శ్రీనివాస గుప్త, డాక్టర్ సృజన, డాక్టర్ రహంతుల్లా పాల్గొన్నారు.

లబ్ధి కలిగితేనే ఓటేయండన్న ఏకైక సీఎం జగనన్నే

నాదెండ్ల: మీ కుటుంబానికి నా వల్ల లబ్ధి కలిగితేనే నాకు ఓటేయండని అడుగుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని చిలకలూరిపేట మార్కెట్‌యార్డు చైర్మన్ గొంటు శ్రీనివాసరెడ్డి చెప్పారు. చందవరం గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి గ్రామ పార్టీ నాయకులతో కలిసి ప్రజలకు కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్ళ వైఎస్సార్ సీపీ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. ఐదేళ్ల పాలనలో గ్రామానికి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ సుమారు రూ.20 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ మస్తాన్‌వలి, ఎంపీటీసీ ప్రభావతి, ఉపసర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ప్రభాకరరెడ్డి, మస్తాన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు

చిలకలూరిపేట: మండలంలోని దండమూడి గ్రామానికి చెందిన 20 టీడీపీ కుటుంబాల వారు ఆ పార్టీని వీడి బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ టీడీపీ నాయకులు కనపర్తి గోవిందు, మద్దు సాగర్‌లతో పాటు చేరిన 20 కుటుంబాల వారికి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ టీడీపీ పెత్తందారి విధానాలు నచ్చక ఆ పార్టీని వీడినట్లు చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరినట్లు వివరించారు. పార్టీ విజయం సాధించేందుకు తమవంతు కృషి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు జరుగుల వెంకట్రావు, చప్పిడి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగ తెగిపడి రెండు గొర్రెలు మృత్యువాత

నాదెండ్ల: విద్యుత్ తీగ తెగిపడటంతో రెండు గొర్రెలు మృత్యువాత పడిన సంఘటన మండల కేంద్రమైన నాదెండ్ల శివారు జాష్టివారిపాలెం గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. బాధిత రైతు మేకల శివయ్య తెలిపిన వివరాల మేరకు మంగళవారం రాత్రి వర్షంతో కూడిన భారీ ఈదురుగాలులకు విద్యుత్ తీగ తెగి గొర్రెల మందపై పడింది. దీంతో రెండు గొర్రెలు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. సుమారు వీటి విలువ రూ.40 వేల వరకూ ఉంటుందని బాధిత రైతు వాపోయాడు.

ప్రశాంతంగా హోం ఓటింగ్ ప్రక్రియ

సత్తెనపల్లి: నియోజకవర్గంలో హోం ఓటింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలోని సత్తెనపల్లిటౌన్, సత్తెనపల్లి రూరల్, ముప్పాళ్ళ, రాజుపాలెం, నకరికల్లు మండలాల్లో 133 మందికి 107 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దివ్యాంగులు 130 మందికి 115 మంది ఓటు వేశారని సత్తెనపల్లి ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి వి.మురళీకృష్ణ తెలిపారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియను జిల్లా ట్రైనీ కలెక్టర్ ఆర్.కల్పశ్రీ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ముప్పాళ్ళ: మండలంలో బుధవారం నిర్వహించిన హోంఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. ముప్పాళ్ళ, మాదల గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రక్రియను తహసీల్దార్ సింగారావు పరిశీలించారు.సెక్టోరల్ ఆఫీసర్లుగా జయరామిరెడ్డి, రూపవతి వ్యవహరించారు.

వైద్యశాల ఆవరణలో పోలీసుల బందోబస్తు

సత్తెనపల్లి: హోం ఓటింగ్ ప్రక్రియలో భాగంగా ముప్పాళ్ళ మండలం మాదలలో వైఎస్సార్ సీపీ శ్రేణుల పై టీడీపీ నాయకులు రాళ్లతో దాడి చేసిన నేపథ్యంలో పట్టణం లోని ఏరియా వైద్యశాల వద్ద ఇరు పార్టీల నాయకులు బుధవారం పెద్ద ఎత్తున మోహరించారు. ఈ నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. క్షతగాత్రులను పరామర్శించేందుకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఏరియా వైద్యశాలకు రావడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైఎస్సార్ సీపీ హ్యాట్రిక్ సాధించడం ఖాయం

- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి
- తొమ్మిదోవార్డులో ప్రచారం చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి



తొమ్మిదో వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణంలోని తొమ్మిదో వార్డులో పర్యటించారు. వార్డులోని మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. వార్డు నాయకులతో కలిసి ప్రచార రథంపై నుంచి సాంబశివరావుపేట, శ్రీనివాసనగర్, గిరిజన కాలనీ, తాళ్లూరి నగర్‌లలో పర్యటించారు. వీధుల వెంట నిలబడిన ఓటర్లకు నమస్కరించి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. శ్రీ సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు వార్డు నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ ఎస్.ఎ.హనీఫ్, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ కౌన్సిలర్ పాలపర్తి వెంకటేశ్వరరావు, నాయకులు గాలం కోటేశ్వరరావు, కొమ్మసాని కమలాకరరెడ్డి, త్రిపురారెడ్డి, బైరబోయిన వెంకటేశ్వర్లు, పాలపర్తి సామ్రాజ్యం, షేక్ సుభాని, చాంద్‌బాషా, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, డేవిడ్ మాస్టారు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ సుస్మితారెడ్డి ఎన్నికల ప్రచారం

రొంపిచర్ల: రాష్ట్రంలో వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలు లబ్ధిపొందారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి సుస్మితారెడ్డి అన్నారు. మండలంలోని వడ్లమూడివారిపాలెం, నల్లగార్లపాడు గ్రామాల్లో బుధవారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సాగుతున్న ప్రజారంజక పాలనతో ప్రభుత్వంపై ఆదరణ పెరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రజలకు మేలు చేసే సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి రెండవసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. గ్రామాలకు వెళ్లిన డాక్టర్ సుస్మితారెడ్డికి గ్రామస్తులు ఎదురేగి స్వాగతం పలికారు. అలాగే సంతగుడిపాడు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తనయుడు వెంకట్ తరుణ్ సిద్ధార్థరెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మహాలక్ష్మమ్మచెట్టు వద్ద పూజలు చేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి



నల్లగార్లపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ సుస్మితారెడ్డి

వలంటీర్లు కావాలంటే జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలి

నరసరావుపేట: వలంటీర్లు వ్యవస్థ కావాలంటే రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. బుధవారం రాత్రి పట్టణంలోని ఐదోవార్డు క్రిస్టియన్‌పాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార రథంపై వార్డులోని ప్రతి వీధి తిరుగుతూ పార్లమెంటు అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, తనను గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా ప్రచార రథంపై నుంచి ఓటర్లతో మాట్లాడుతూ పింఛన్లు గత రెండు నెలల నుంచి తీసుకునేందుకు వృద్ధులు, దివ్యాంగులు చాలా ఇబ్బందిపడుతున్నారన్నారు. ప్రభుత్వం అమలుచేసే పథకాలు ఇళ్లవరకు అందాలంటే వలంటీర్లు కావాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పేదవాళ్లను రక్షించే రక్షకుడని పేర్కొన్నారు. అందరూ ఒకసారి ఆలోచించి ఆయనను గెలిపించుకోవాలని కోరారు. స్థానిక చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, నాయకులు కాకుమాను మంగపతిరెడ్డి, మల్లెల అశోక్, పంగులూరి విజయకుమార్, కుక్కల పోలు, ద్వారక పాల్గొన్నారు.

సాంకేతిక విద్యపై అవగాహన అవసరం

సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్ కె.శ్రీనివాస్



కంప్యూటర్ సీపీయూలో ఉండే వస్తువులు వాటి ఉపయోగాల గురించి వివరిస్తున్న దృశ్యం

యడ్లపాడు: సాంకేతిక విప్లవం విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రాథమిక స్థాయి నుంచే ప్రతి ఒక్కరికీ దానిపై అవగాహన అవసరం అని జనవిజ్ఞాన వేదిక నాయకులు, సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్ కె.శ్రీనివాస్ చెప్పారు. యడ్లపాడు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నారాయణ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల్లో ఆయన సాంకేతిక విభాగం నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు హాజరయ్యారు. మే ఒకటో తేదీ నుంచి కొనసాగుతున్న ఈ శిక్షణలో ప్రతివారం ఒక్కొక్క రంగంలో నిష్ణాతులను తీసుకువచ్చి విద్యార్థులకు ఆయా రంగంపై ప్రవేశం కల్పించి, వారిలోని ప్రతిభా నైపుణ్యాలను మెరుగు పరుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన కంప్యూటర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రపంచంలోని అన్ని రంగాల్లోకి చొరబడి శాసిస్తున్న కంప్యూటర్ పరిజ్ఞానాన్ని వయోపరిమితి లేకుండా సముపార్జన చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. కంప్యూటర్లో సమాచారాన్ని నిక్షిప్తం చేసే హార్డ్‌డిస్క్ డ్రైవ్ తొలిదశలో పెద్ద గది వైశాల్యాన్ని ఆక్రమించేదని, శాస్త్రవేత్తల పరిశోధనల ఫలితంగా వాటిలో అనేక మార్పులు చోటు చేసుకుని నేడు అరచేతిలో ఇమిడే ఐ ఫోన్‌లా మారడమే ఇందుకు నిదర్శనమన్నారు. అనంతరం డెస్క్‌టాప్, ల్యాప్‌ట్యాప్, ట్యాబ్‌లు, కీప్యాడ్, ఆండ్రాయిడ్, ఐఫోన్ రకాలు, వాటిలో ఉండే పరికరాలు, అవి పనిచేసే తీరు, ప్రయోజనాలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, మదర్ బోర్డ్, మెమరీ పరికరాలు, ప్రింటర్, కీబోర్డ్, మౌస్, మానిటర్ సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్‌లకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో యడ్లపాడు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కేతా రామబ్రహ్మం, ఆరే వంశీ, పీఆర్ విజ్ఞాన కేంద్రం సభ్యులు నూతలపాటి కాళిదాసు, నారాయణ ఇంగ్లిష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ చెరుకూరి సృజన తదితరులు పాల్గొన్నారు.

మానవ, ప్రకృతి ప్రయోజనాలే జేవీవీ మేనిఫెస్టో

రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్



జేవీవీ పీపుల్స్ మేనిఫెస్టో బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన నాయకులు

యడ్లపాడు: మానవ, ప్రకృతి ప్రయోజనాలను చేకూర్చే మేనిఫెస్టో శ్రేయస్కరమని జేవీవీ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. యడ్లపాడు నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో జనవిజ్ఞాన వేదిక రూపొందించిన పీపుల్ మేనిఫెస్టో బుక్‌లెట్ ఆవిష్కరణ మంగళవారం జరిగింది. చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షురాలు చెరుకూరి సృజన అధ్యక్షత ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై బుక్‌లెట్‌ను జేవీవీ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం, సైన్సు అండ్ టెక్నాలజీ, పర్యావరణం, నీటివనరులు, ఆరోగ్యం, వ్యవసాయం, పర్యావరణం, విద్యారంగంపై శ్రద్ధ వంటి ప్రధాన అంశాలతో తమ మేనిఫెస్టోను రూపకల్పన చేసినట్లు వెల్లడించారు. సమాజాభివృద్ధి చిత్తశుద్ధి గల నాయకులను ఎన్నుకోవాలనే సదుద్దేశంతో ఈ మ్యానిఫెస్టోను రూపొందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జేవీవీ పల్నాడు జిల్లా అధ్యక్షులు దార్ల బుజ్జిబాబు, ప్రతినిధులు బ్రహ్మం, సభ్యులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పీసపాడు, పారుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



పీసపాడు(క్రోసూరు): ఐదేళ్లలో అభివృద్ధి చేసిన తనను ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని ప్రగతిబాట పట్టిస్తానని పెదకూరపాడు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండలం పీసపాడు,పారుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈమేరకు స్థానికులనుంచి నంబూరుకు అపూర్వ ఆదరణ లభించింది. బాణ సంచా, పూలవర్షంతో స్వాగతం పలికారు. వందలాదిగా తరలివచ్చి తమ మద్దతు తెలిపారు. మళ్లీ జగన్ సీఎం కావాలని ఎమ్మెల్యేగా శంకరరావు గెలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహకారంతో ప్రతి గ్రామంలో సచివాలయం, సీసీ రోడ్లు నిర్మించామన్నారు. ఇంటింటికి కుళాయిల ద్వారా సురక్షిత మంచినీరు అందించేందుకు జలజీవన్ మిషన్ పనులు చేపడుతున్నామన్నారు. నిన్నటివరకు వాలంటీర్లను తిట్టిన చంద్రబాబు.. ఇప్పుడు వారికి జీతాలు పెంచుతామని చెబుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబుకు అధికారం కట్టబెడితే జన్మభూమి కమిటీల అరాచకాలు ప్రారంభమవుతాయన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాజధానిలో ఒక్క కంపెనీ తీసుకురాని చంద్రబాబు ఇప్పుడు పెదకూరపాడులో ఐటీ కంపెనీ తెస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ని గెలిపించాలని కోరారు.

ధర్మయుద్ధంలో గెలిచేది–నిలిచేది జగనన్నే

- ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్
- సంక్షేమ పథకాలు కొనసాగాలి
- ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు
- చిలకలూరిపేట మండలంలోని నాలుగు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



ప్రచార రథంపై ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు

చిలకలూరిపేట: రానున్న ఎన్నికల ధర్మయుద్ధంలో గెలిచేది, నిలిచేది ప్రజా సంక్షేమ ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ తెలిపారు. చిలకలూరిపేట మండలంలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడుతో కలిసి గోవిందపురం, కావూరు, లింగంగుంట్ల, దండమూడి గ్రామాల్లో పర్యటించారు. పార్టీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, తమ గ్రామానికి వచ్చిన నేతలకు అపూర్వ స్వాగతం పలికారు. నాయకులు పూలహారాలు వేయగా, మహిళలు హారతులు ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ముందుగా ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రార్థనలు, ఆలయాల్లో పూజలు నిర్వహించి ప్రచార పర్వాన్ని ప్రారంభించారు. అవ్వాతాతల్ని ప్రేమగా పలకరిస్తూ..ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ఆయా గ్రామాల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల లబ్ధి వివరాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రచార విజయరథంపై ఎక్కి రోడ్‌షోలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ పలు రాజకీయ పార్టీలతో పొత్తులు పెట్టుకుని, టీడీపీ నేత చంద్రబాబు మరోమారు రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు తన శక్తియుక్తులు ప్రయోగిస్తున్నారని వెల్లడించారు.

కూటమి నేతల బూటకపు మాటల్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాల్ని చూసి వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న సంక్షేమ పథకాలను రూపొందించి, పారదర్శకంగా అమలు చేశారన్నారు. కోవిడ్ సమయంలోనూ ఏ రాష్ట్రంలోని లేని విధంగా వలంటీర్ల వ్యవస్థతో దేశంలోనే అత్యధిక సేవలు అందించిన రాష్ట్రంగా ప్రశంసలు అందుకున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. అయితే 40 ఏళ్ల రాజకీయ అనుభవం, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలు చెప్పుకోదగ్గ ఏ ఒక్క పథకమైనా బాబూ అందించాడా అంటూ ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి చేసిన జగన్ ట్రాక్‌తో టీడీపీ చంద్రబాబు ట్రాక్‌ను సరిపోల్చుకోవాలన్నారు. తమకు మేలు చేసిన సీఎం జగన్‌కు మద్దతుగా అంతా నిలవాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై తమ రెండు ఓట్లు వేసి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పోస్టల్ కాలనీలో ఎన్నికల ప్రచారం



పోస్టల్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ అభిమానులు

నరసరావుపేట రూరల్: ప్రతి ఇంటికి మేలు చేసిన జగనన్నకు ఎన్నికల్లో అండగా నిలవాలని మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పోస్టల్‌కాలనీ సాయితిరుమల అపార్ట్‌మెంట్ ప్రాంతానికి చెందిన వైఎస్సార్ సీపీ అభిమానులు బుధవారం పోస్టల్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ పి.అనిల్ కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఐదేళ్లలో సీఎం జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్ సీపీకి అవకాశం ఇవ్వాలని తెలిపారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా జగనన్న పాలన సాగిందని, ప్రతి ఇంటికి నేరుగా ప్రభుత్వ పథకాలు అందించారని గుర్తుచేశారు. పోస్టల్ కాలనీలో రోడ్లు, డ్రైయిన్‌లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆధ్వర్యంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు న్యాయవాది మండాది వెంకటేశ్వర రెడ్డి, యేరువ నాగిరెడ్డి, వేమారెడ్డి, అనురాధా రెడ్డి, సింగారెడ్డి వెంకటరెడ్డి, గజ్జల బ్రహ్మారెడ్డి, దొడ్డా హనుమంతా రెడ్డి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

రొంపిచర్ల: మండలంలో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాచవరం, రొంపిచర్ల, సంతగుడిపాడు, వి.రెడ్డిపాలెం, కర్లకుంట తదితర గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు, ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తిరిగి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి జగన్‌మోహన్‌రెడ్డి తోనే సాధ్యమని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటిచేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నారు. మోడల్ ఈవీఎంలు చూపించి ఓటు వేసే విధానాన్ని కూడా ఓటర్లకు తెలియపరిచారు. రొంపిచర్లలో నిర్వహించిన ప్రచారంలో ఆ గ్రామ నాయకులు చపారపు గోపాల్‌రెడ్డి, పడాల చక్రారెడ్డి, గెల్లి చినకోటిరెడ్డి, గెల్లి బ్రహ్మరెడ్డి, పడాల రమాణారెడ్డి, కల్లి వెంటకరెడ్డి, కల్లి పిచ్చిరెడ్డితో పాటు పలువురు గ్రామ నాయకులు పాల్గొనగా, వడ్లమూడివారిపాలెం గ్రామంలో గానుగపంట ఉత్తమ్‌రెడ్డి, అన్నెం పున్నారెడ్డి, పల్లపు అంజయ్య, బాల శ్రీనివాస రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పెత్తందార్ల పార్టీ టీడీపీని నమ్మవద్దు

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- పేదల పార్టీ వైఎస్సార్ సీపీ



బొందిలిపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు

శావల్యాపురం: పేద బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి పాటు పడేది వైఎస్సార్ సీపీ అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ పేదల సంక్షేమ పథకాలు అందాలంటే ప్రజల ఆశీస్సులతో పాటు అఖండ మెజార్టీతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించాలన్నారు. అర్హత ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు పార్టీలకు కులమతాలకు అతీతంగా మంజూరు చేసినట్లు తెలిపారు. పేదల పార్టీ వైఎస్సార్ సీపీ అని పెత్తనం దార్ల పార్టీ తెలుగుదేశం పార్టీ, నమ్మవద్దన్నారు. టీడీపీ పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు గతంలో 600 హామీలు ఇచ్చాడని వాటిని అమలు చేయటంతో పూర్తి స్థాయిలో విఫలం అయ్యాడని అన్నారు. మరలా నూతన పథకాల పేరుతో ప్రజలను మోసం చేయడానికి చంద్రబాబు నాయుడు అబద్ధాలు చెప్పి అధికారం కోసం ఆగచాట్లు పడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాదరణ కల్గిన నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దక్కుతుందన్నారు. టీడీపీకి ఓటు వేస్తే ప్రస్తుతం పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు నిలుపుదల అవుతాయన్నారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తన 10 సంవత్సరాల పరిపాలనలో నియోజకవర్గంలో ప్రజలు చెప్పుకో తగిన అభివృద్ధి పనులు చేయలేకపోవటం సిగ్గుచేటన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేగా నన్ను నియోజకవర్గ ప్రజలు అఖండా మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జగనన్న కోసం మేమంతా సిద్ధమే

జీడీసీసీబీ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు



దింతెనపాడులోప్రచారంలో పాల్గొన్న సీతా రామాంజనేయులు

యడ్లపాడు: మండలంలోని దింతెనపాడు గ్రామంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో జగనన్న కోసం మేమంతా సిద్ధం ఇంటింటి ప్రచారం కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జీడీసీసీబీ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో గడపగడపకు వెళ్లి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ రెండు ఓట్లు వేసి పార్టీ నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడును అఖండ మెజార్టీ చేకూర్చాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తుమ్మలగుంట నరేంద్ర, కుడారి జాన్సన్, కుడారి దాసు, దేవరపల్లి పోలు, కుడారి అభిలాష్, కుడారి రాజేంద్ర, తుమ్మలగుంట అనిల్, కుడారి సుశీలరావు, తమ్మలగుంట ప్రభుదాసు, తుమ్మలగుంట ఆమోస్, దేవరపల్లి కేశవులు, కూడారి చంటి గోపతోటి రాజేష్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు

వినుకొండ రూరల్ సీఐ సుధాకర్



వినుకొండ రూరల్ సీఐ సుధాకర్

శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రశాతంమైన వాతావరణంలో జరిగేలా ప్రజలందరూ సహకరించాలని వినుకొండ రూరల్ సీఐ ఉప్పు టూరి సుధాకర్ కోరారు. బుధవారం స్థానిక పోలీసు స్టేషనులో ఎన్నికల నేపథ్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వినుకొండ రూరల్ సీఐ సుధాకర్ మాట్లాడుతూ విను కొండ నియోజకవర్గంలో 299 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాలు మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. వినుకొండ రూరల్ పరిధిలోని అన్నీ పోలీసు స్టేషను పరిధిలో పోలింగ్ కేంద్రాల్లో 90 శాతం వరకు సీసీ కెమెరాలు అమర్చినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల మొర కనిపించేలా నాణ్యత కల్గిన సీసీ కెమెరాలు అమర్చినట్లు సీఐ వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో ఇరు పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు సంయమనం పాటించి ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే అటు వంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇరుపార్టీలకు చెందిన నాయకులపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. రౌడీ షీటర్స్ పై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. గ్రామాల్లో పోలీసు నిఘా పటిష్ఠంగా ఉందని, ఎన్నికల రోజున కేంద్ర బలగాలచే పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆయనతో పాటు ఎస్సై చల్లా సురేష్,రైటరు శ్రీనివాసరావు,శివ తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ సీపీలోకి వలసలు..

సత్తెనపల్లి: సత్తెనపల్లి మండలం గోగులపాడు గ్రామ తెలుగు దేశం పార్టీ నుంచి నలుగురు నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఈమేరకు వారు బుధవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు సమక్షంలో చేరారు.